అమ్మోనియం లవణాలు

1. అమ్మోనియం హైడ్రాక్సైడ్ స్వభావం?

జ. క్షార స్వభావం

2. $NH_4OH + HCl \rightarrow X + H_2O$ అయితే X=?

జ. NH_4Cl

3. అమ్మోనియం క్లోరైడ్ వ్యవహారిక నామం?

జ. నవాసారం

4. ఎలక్ట్రానిక్ పరికరాల్లో తీగలను అతికించే సోల్డరింగ్‌లో ఉపయోగించే పదార్థం?

జ. అమ్మోనియం క్లోరైడ్

5. లెక్లాంచి ఘటం, నిర్జల ఘటాల్లో విద్యుద్విశ్లేష్యంగా దేన్ని ఉపయోగిస్తారు?

జ. అమ్మోనియం క్లోరైడ్

6. అద్దకం పరిశ్రమలో వస్త్రాలపై అచ్చు వేయడంలో ఉపయోగించేది?

జ. అమ్మోనియం క్లోరైడ్

7. అమ్మోనియం సల్ఫేట్ తయారుచేయడానికి ఉపయోగించే తొట్టెలో ఏ పూత పూస్తారు?

జ. లెడ్ పూత

8. అమ్మోనియం సల్ఫేట్ ఫార్ములా?

జ. $(NH_4)_2 SO_4$

9. అమ్మోనియా వాయువును కార్బన్ డై ఆక్సైడ్ ఉన్న నీటిలోకి పంపితే ఏర్పడే పదార్థం?

జ. అమ్మోనియం కార్బొనేట్

10. అమ్మోనియం కార్బొనేట్‌కు జిప్సంను కలిపితే ఏర్పడే పదార్థాలు సమీకరణ రూపంలో తెల్పండి?

జ. $(NH_4)_2CO_3 + CaSO_4 \rightarrow (NH_4)_2SO_4 + CaCO_3$

11. FACT ని విస్తరించండి?

జ. Fertilizers and Chemicals, Travencore

12. అమ్మోనియం హైడ్రాక్సైడ్‌పైన నత్రికామ్లం చర్య వల్ల తయారయ్యే పదార్థం?

జ. అమ్మోనియం నైట్రేట్(NH_4NO_3)

13. అమ్మోనియం సల్ఫేట్, సోడియం నైట్రేట్‌ల మధ్య ద్వంద్వ వియోగపు చర్యవల్ల ఏర్పడే పదార్థం?

జ. అమ్మోనియం నైట్రేట్

14. అమ్మోటాల్ అంటే?

జ. NH_4NO_3+ 20% TNT

15. అమ్మోనాల్ అంటే?

జ. NH_4NO_3+Al పొడి

16. అమ్మోనియం ఫాస్ఫేట్ ఫార్ములా?

జ. $(NH_4)_3 PO_4$

17. DAP అంటే?

జ. డై అమ్మోనియం ఫాస్ఫేట్

18. మోనో అమ్మోనియం ఫాస్ఫేట్ సాంకేతికం(MAP)?

జ. $NH_4H_2PO_4$

19. FACT పరిశ్రమల్లో తయారు చేసే రసాయన ఎరువులు?

జ. అమ్మోనియం సల్ఫేట్ ఎరువులు

20. కాల్షియం అమ్మోనియం నైట్రేట్‌ను మన దేశంలో ఏ ఎరువుల కర్మాగారాల్లో తయారు చేస్తారు?

జ. నంగల్ వద్ద ఎరువుల ఫ్యాక్టరీలో

21. కాల్షియం అమ్మోనియం నైట్రేట్ గుళికలు ఏ రంగులో ఉంటాయి?

జ. ఊదారంగు